# విదేశాంగ మంత్రి, డాక్టర్ ఎస్. జైశంకర్ యొక్క రిపబ్లిక్ ఆఫ్ మారిషస్ పర్యటన (జూలై 16-17, 2024)

జూలై 17, 2024

భారత విదేశాంగ మంత్రి (EAM), డాక్టర్ ఎస్. జైశంకర్ 2024, జూలై 16 నుండి 17 వరకు మారిషస్ రిపబ్లిక్ లో అధికారిక పర్యటన చేసారు. ప్రస్తుత పదవీకాలంలో విదేశాంగ మంత్రి మారిషస్‌కు వెళ్లడం ఇదే తొలిసారి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యేందుకు హిస్ ఎక్సలెన్సీ శ్రీ. ప్రవింద్ జుగ్నాథ్ 2024, జూన్ 09-11 తేదీలలో భారతదేశానికి వచ్చారు, ఈ తర్వాత ఈ పర్యటన జరిగింది. విదేశాంగ మంత్రి చివరిసారిగా ఫిబ్రవరి 2021లో మారిషస్‌ని సందర్శించారు.

2. తన పర్యటన సందర్భంగా, విదేశాంగ మంత్రి ప్రధానమంత్రి హిస్ ఎక్సలెన్సీ శ్రీ. ప్రవింద్ కుమార్ జుగ్నాథ్ తో సమావేశమయ్యి ద్వైపాక్షిక సంబంధాల యొక్క మొత్తం స్వరూపాన్ని సమీక్షించారు మరియు రెండు దేశాల మధ్య ప్రత్యేక మరియు సన్నిహిత భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి మార్గాలను అన్వేషించారు. ఆర్థిక, ఆర్థిక ప్రణాళిక మరియు అభివృద్ధి మంత్రి శ్రీ రెంగనాదేన్ పడయాచి, మరియు పారిశ్రామిక అభివృద్ధి, SMEలు మరియు సహకార శాఖల మంత్రి శ్రీ సూమిల్దత్ భోలా మరియు విదేశాంగ మంత్రి మరియు అటార్నీ జనరల్ శ్రీ మనీష్ గోబిన్ కూడా పాల్గొన్నారు.

3. శక్తివంతమైన మరియు ప్రజల-కేంద్రీకృతమైన భారత్-మారిషస్ అభివృద్ధి సహకారం గురించి ప్రముఖంగా పేర్కొంటూ, ప్రధానమంత్రి జుగ్నాథ్ మరియు విదేశాంగ మంత్రి ఆన్ లైనులో 12 భారత-సహాయక కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లను ప్రారంభించారు. ముఖ్యంగా ఆరోగ్యానికి సంబంధించిన ముఖ్యమైన రంగంలో సన్నిహిత సహకారానికి రుజువుగా, వారు మొదటి విదేశీ జనఔషధి కేంద్రంతో పాటు గ్రాండ్ బోయిస్‌లో మెడిక్లినిక్‌ను కూడా ప్రారంభించారు. భారత్-మారిషస్ ఉమ్మడి ఉపగ్రహ అభివృద్ధి, వలస ఆర్కైవ్‌ల డిజిటలైజేషన్, విద్య మరియు సంస్కృతితో సహా పలు ద్వైపాక్షిక ఒప్పందాలు మరియు అధికారిక పత్రాల మార్పిడిని కూడా ఇద్దరు నాయకులు చూశారు. విదేశాంగ మంత్రి మొదటి ఇద్దరు 7వ తరం మారిషస్ పౌరులకు OCI కార్డ్‌లను అందించారు మరియు నావిగేషనల్ చార్ట్‌ల విక్రయాలపై ద్వైపాక్షిక అవగాహన ఒప్పందం ప్రకారం నాటికల్ చార్ట్‌ల విక్రయానికి రాయల్టీ చెక్కును అందజేసారు.

4. విదేశాంగ మంత్రి పాంపల్‌మూసెస్ బొటానికల్ గార్డెన్‌లోని సర్ సీవూసాగర్ రామగూలం మరియు సర్ అనిరూద్ జుగ్‌నాథ్ స్మారకచిహ్నాలకి నివాళులర్పించారు.

5. విదేశాంగ మంత్రి ఈ పర్యటనలో కీలక మారిషస్ నాయకులను కలుసుకున్నారు మరియు భారత్ మరియు మారిషస్ మధ్య దీర్ఘకాల మరియు విశ్వసనీయ భాగస్వామ్యాన్ని నిరంతరం బలోపేతం చేయడానికి భారతదేశం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు.

6. విదేశాంగ మంత్రి సందర్శన భారతదేశ విజన్ SAGAR మరియు 'పొరుగుదేశానికి మొదటి ప్రాధాన్యత' విధానానికి మూల స్తంభంగా మారిషస్‌కు భారతదేశం ఇస్తున్న ప్రాముఖ్యతను ప్రముఖంగా పేర్కొంది. ఈ పర్యటన రెండు దేశాలు తమ యొక్క అనేక-కోణాల ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి మరియు వారి యొక్క ప్రజల మధ్య సన్నిహిత సంబంధాలను మరింతగా బలోపేతం చేయడానికి నిరంతరం నిబద్ధతను పునరుద్ఘాటించింది. భారత్ మరియు మారిషస్ దృఢమైన భాగస్వాములుగా ఉన్నాయి, రెండు దేశాలు మరియు విశాలమైన హిందూ మహాసముద్ర ప్రాంతం యొక్క శ్రేయస్సు మరియు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాయి.

**న్యూఢిల్లీ**

**జులై 17, 2024**